మేలుకువ

ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

"ఇంకా ఊరు మాటుమణిగిందో! లేదో! అప్పుడే ఏమిటే నిద్ర! లే లే!"

అలాగ రంగనాయకి ఎంతసేపు పిలిచినా శ్రీవిరాజితం మారుపలకలేదు. పైగా ఒళ్ళంతా కప్పుగున్న కాశ్మీరు శాలువ ఇంకా కాళ్ళదాకా బాగా ముసుగుతన్ని కొంచెం పక్కకి ఒత్తిగిలి పడుకుంది. కాని రంగనాయకి శ్రీవిరాజితం లేచేదాకా విడిచిపెట్టలేదు. శ్రీవిరాజితం జబ్బచేత్తో దొరకబుచ్చుకుని నెమ్మదిగా అటూ ఇటూ గుంజింది. అయినా శ్రీవిరాజితం లేవలేదు. రంగనాయకి ఆమెముఖం మీది శాలువా ముసుగు తొలిగించింది. దీపకాంతిలో ఆమె ముఖం చూడగానే రంగనాయకి కేదో కొంచెం అనుమానం తగిలింది. ఎంతో ఆప్యాయంగా ముఖంమీదికి ముసురుకొన్న ముంగురులు సవరించింది:

"ఇదేమిటి! ఏదో జెంగపెట్టుకున్నట్టున్నావే వేళ! లే లే! ముద్దుకృష్ణప్ప నాయనింగారీ వేళ రాత్రికి విజయం చేస్తున్నామని కబురు పంపించారు కూడాను! ఇలాగ మూతిముడుచుకుని పడుకుంటే ఎలాగ?"

"ఎప్పుడు వచ్చిందా కబురు?"

"ఇందాకానే."

"ఓహో! అలాగా!"

అని శ్రీవిరాజితం ఆవిషయం వినీ విననట్టుగా మాట్టాడకూడదనుకుని ఊసూరుమని ఒక్క వేడినిట్టూర్పు విడిచిపెట్టింది. పడకగది కిటికీపక్కనే పండువెన్నెలలో కలకలలాడే ముద్దబంతులకేసీ చేమంతులకేసీ పగడాలలా మెరిసిపోయే చంద్రకాంతాలకేసీ పరధ్యానంగా చూస్తూ తిరిగి మెల్లిగా నిట్టూర్చింది.

విజయనగర రాజవీథులన్నీ చాలావరకు సద్దుమణిగాయి. అయినా ఆశ్వికుల విలాసమందగమనాల సందడి ఇంకా అక్కడక్కడ చూచాయగా వినిపిస్తూనే ఉంది. విట్ఠలస్వామి దేవాలయంలోను, హజారా రామస్వామి దేవాలయంలోను కల్యాణోత్సవాల సందడి ఘోరుమని మారుమోగింది. శ్రీవిరాజితం భవంతి కల్లంతదూరంలో ఉన్న శ్రీకృష్ణస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణమహోత్సవంలో పాశురాలు మందమందంగా వినిపించాయి. మళ్ళీ ఇంకొకమారు రంగనాయకి శ్రీవిరాజితంకేసి చూసింది. ఆ సమయంలో ఆమె కనుగొలుకులలో రెండు చిన్నచిన్న కన్నీటిబిందువులు కనిపించాయి. రంగనాయకి ఆమెముంగురులు సవరిస్తూ మళ్ళీ అడిగింది:

"ఇదేమిటిలా గున్నావీవేళ? ఇదిగో! చెప్పకపోతే నన్ను చంపుకుతిన్నట్టే!"

అయినా శ్రీవిరాజితం సమాధానం చెప్పలేదు. అలాగే పులుతూ పులుతూ రంగనాయకికేసి చూసింది. రంగనాయకి మళ్ళీ ఆమె బుజాలు గుంజి చెప్పక తప్పదన్నట్టు బలవంతం చేసింది. శ్రీవిరాజితానికి చెప్పక తప్పలేదు:

"ఏమని చెప్పను! ఈవేళ ముత్యాలహారం కోసం సందువాపెట్టె తీస్తే అడుగు అరలో చెవ్వప్పనాయనింగారు చిన్నప్పుడు నాకు వేలికి పెట్టిన ముద్దుటుంగరం కనిపించింది. ఎక్కడో పోయిందనుకున్నాను గాని తలవని తలంపుగా ఈవేళ అది నాకంటపడింది."

రంగనాయకి అది విని ఆలాగే విస్తుపోయింది:

"ఈ చెవ్వప్ప ఎవ్వరే!"

"ఎంచుకులే ఇప్పుడదంతా!"

అని శ్రీవిరాజితం మళ్ళీ నిట్టూర్చింది. కాని రంగనాయకి ఆ సంగతి అంతటితో విడిచిపెట్టనీయలేదు. శ్రీవిరాజితం గాలిలో కదలాడే చంద్రకాంతాలకేసి చూస్తూ మొదలుపెట్టింది:

"రంగా! నాకప్పుడింకా పట్టుమని పదహారేళ్ళయినా నిండాయో లేదో! అవి అప్పుడే కొత్తగా గజ్జెకట్టిన రోజులు. ఒకనాడు శ్రీకృష్ణస్వామి వారి కళ్యాణోత్సవాల్లో భామకలాపం జరుగుతూండగా—"

"చెవ్వప్ప సంగతి అడిగితే మధ్యన ఈ భామకలాపం అంతా మొదలుపెట్టావేమిటి?"

"నువ్వెప్పుడు ఇంతే! చెప్పేది తిన్నగా వినిపించుకోకుండా మధ్య మధ్యన అడ్డుపుల్లలు వేస్తావు! చెప్పేదాకా వేపించుకు తింటావు. తీరా ప్రారంభించేసరికి అడుగడుక్కీ అడ్డప్రశ్నలే!"

"అపరాధం! అపరాధం!"

అని రంగనాయకి మళ్ళీ బతిమాలింది. శ్రీవిరాజితం మళ్ళీ మొదలుపెట్టింది:

"చెవ్వప్పనాయనింగారు రోజు రోజు అక్కడికి వచ్చేవారు. ఆయన కంటబడిన క్షణంనించీ నా మనస్సేమో అదోలాగై పోయింది."

"తరవాత?"

ఆపైన శ్రీవిరాజితం కొంతసేపేదో ఆలోచిస్తూ ఉసూరుమని నిట్టూర్చింది:

"రంగా! చిన్నతనంలో కలిగిన మమకారమే మమకారమనుకో! ఇక ఆ తరవాతివన్నీ ఉత్తుత్తి మమకారాలే!"

"అయితే చెవ్వప్పనాయనింగారికీ నీకు బాగా చిన్నప్పుడే చెలిమి కలిసిందన్నమాట!"

"అయ్యో! రాత! ఆ మాత్రం అదృష్టం కూడానా నాకు!"

"ఏం ఏమి జరిగింది?"

"వారిది అంతగా భోగభాగ్యాలున్న కుటుంబం కాదు. పైగా ఆయన తండ్రిచాటుబిడ్డ. అందుచేత మాఅమ్మ ఆయన మన గడపతొక్కడానికి వల్లపడదని పట్టుపట్టింది."

"అయితే మీ అమ్మ ఇదంతా ముందుగానే పసిగట్టిందన్నమాట!"

"పసిగట్టడమేమిటి? నా ప్రాణాలు కొరికి వేసిందనుకో!"

"పోనీ! మీ రిద్దరు ఎప్పుడైనా ఒకమారైనా ముచ్చటగా కలిసి మెలిసి కాలక్షేపం చేశారా?"

"లేదు!"

"నిజంగా!"

"నిజమే!"

"ఎందుచేత?"

"అమ్మకెప్పుడు భాగ్యభోగ్యాలమీదే కన్ను! ఎవరైనా మేళానికి ముందుగా వాళ్లో కొంచెం సరసాలాడితే వారి పుట్టుపూర్వోత్తరాలన్నీ గట్టిగా ఆరా తీసేది."

"మరి చెవ్వప్ప నాయనింగారు నీ కోసం ఎప్పుడు కబురు పంపించలేదా?"

"పంపిస్తే మాత్రం ఏం లాభం! అమ్మ ఆయన్ని మన గడప తొక్కనిస్తేనా?"

ఆ పైన రంగనాయకి కొంచెం సేపేదో ఆలోచించింది:

"అయితే ఆయన ఇప్పుడు మన రాజధానిలోనే ఉన్నారా?"

"ఉంటే ఈ పాటికి రెక్కలు కట్టుకుని అక్కడవాలి పోకపోయానా!"

"ఇప్పుడాయన ఎక్కడ ఉన్నారో?"

"పాండ్య రాజ్యానికి వెళ్ళిపోయారనీ నాగమనాయనింగారి కొలువులో కుదిరారనీ అంటున్నారు మరి."

"మళ్ళీ నీ వెప్పుడు ఆయన్ని చూడనే లేదా?"

"లేదు."

"అయితే మరి ఈ ముద్దు కృష్ణప్ప నాయనింగారితో నీకు జోస్తీ ఎప్పుడు కలిసింది?"

"ఇంచు మించుగా ఆ రోజుల్లోనే!"

"ఈయనగారి భాగ్య భోగ్యాలుచూసిమురిసిపోయి మీ అమ్మ చెవ్వప్ప నాయనింగారిని నీదరిదాపులకి కూడా రాకుండా చేసి ఉంటుంది. అంతేనా?"

"అంతే!"

అంతలో రంగనాయకికి ముద్దు కృష్ణప్ప నాయకునిమాట జ్ఞాపకం వచ్చింది:

"అన్నట్టు ముద్దు కృష్ణప్ప నాయనింగారు వచ్చేవేళ అయినట్టుందే! ఒకసారి వీథి గుమ్మం దాకా వెళ్ళి చూసిరానా?" అని రంగనాయకి బయలు దేరబోయింది.

"ఆ వస్తే వస్తారు! అంత ఎదురు సన్నాహం చెయ్యవలసిన అవసరమేమీ లేదులే!"

అని శ్రీ విరాజితం రంగనాయకిని చెయ్యి పట్టుకుని ఆపి వేసింది. రంగనాయకి తొందరగా చెయ్యి విడిపించుకుంది.

"నీకేం? ఏదైనా కొంచెం అమర్యాద జరిగితే మా అమ్మ నా గొంతుక్కి ఉరి బిగిస్తుంది. ఇప్పుడే వస్తానుండు!"

అని చెంగున గంతేసి రంగనాయకి వీథి గుమ్మంవైపు వెళ్ళిపోయింది.

౨

రంగనాయకి తిరిగి వచ్చేదాకా శ్రీ విరాజితం అలాగే పడుకుని పండు వెన్నెలకేసి చూసింది. మిద్దెమీద పావురాల జంటల కలకూజితాలు మధుర మధురంగా వినిపించాయి. చూరులలో వేళ్ళాడే సరికొత్త వరివెన్నుల గుత్తులమీద ఎగిరే పిచ్చుకల రెక్కలు రెప రెప లాడుతూ మెరిశాయి. దూరంగా ఒక పారిజాతం కన్నీరు రాల్చినట్టొక్కొక్క పువ్వే జారవిడిచింది. శ్రీ విరాజితం తన వేలిమీది ముద్దుటుంగరం ఒక్కసారి మనసారా



కోడి పందెం

చిత్రకారుడు: పి. నాగేశ్వరరావు - క్రోసూరు.

ముద్దుపెట్టుకుంది. అంతలోనే రంగనాయకి తిరిగివచ్చి అది చూసింది:

"అన్నట్టు అడగడమే మరిచిపోయాను. ఈముద్దుటుంగరం ఎప్పుడు సంపాదించావే!"

"అదే చెబుతూంటే అంతలోనే తుర్రుమని పారిపోయావు. విను మరి."

అని శ్రీ విరాజితం ఒక్కమారు అటు ఇటు జాగ్రత్తగా పరకాయించి చూచి తన ముద్దుటుంగరం కథ మొదలుపెట్టింది:

"ఒకనాడు మా అమ్మ అలిమేలు మంగ తాయారమ్మవారికీ ఏడుకొండలవాడికీ ముడుపు చెల్లించాలని బయలుదేరి వెళ్ళింది."

"అమ్మయ్య! నీ రొట్టె విరిగి నేతిలో పడిందన్నమాట! తరవాత?"

"నా అదృష్టంకొద్దీ చెవ్వప్పనాయనింగారప్పుడిక్కడే ఉన్నారు."

"ఇహనేం! నువ్వు ఎగిరి గంతేసి వారి భవంతిలో వాలిపోయావన్నమాట! అంతేనా?"

"లేదు!"

"మరి?"

అని ఎంతో ఆత్రంగా అడిగింది రంగనాయకి.

"నేనే వారినిక్కడికి రమ్మని కబురు పంపించాను."

"అదెలాగ సాధ్యపడింది? ఇక ఈ ఇంట్లో ఎవరు లేరా?"

"లేకేం మాణిక్యం అనే దాసీది ఉండేదిలే! దాన్ని ఎలాగో అలాగ మంచిమాట చేసుకుని మాఅమ్మతో చెప్పవద్దని కాళ్ళావేళ్ళా పడి బతిమాలుకున్నాను."

"ఇంతకీ చెవ్వప్ప నాయనింగారిక్కడికి వచ్చారా?"

"ఒక పట్టాని రాలేదు. అమ్మకిష్టంలేదని ఆయన మా ఇంటికి రావడాని కంగీకరించలేదు."

"ఆపైన నువ్వేం జేశావు?"

"అమ్మ తిరుమల క్షేత్రానికి వెళ్ళిందనీ, ఇంతట్లో తిరిగిరాదనీ, మాణిక్యంచేత చెప్పించి పరిపరివిధాల బతిమాలించాను."

"తరవాత ఏమైంది."

"మాణిక్యం తిరిగివచ్చింది. బతిమాలుకోగా బతిమాలుకోగా చిట్టచివరి కాయన అంగీకరించారనీ ఆ రాత్రే విచ్చేస్తామన్నారనీ చెప్పింది."

"మీఅమ్మకళ్ళే కప్పివేశావే! నీవెంతకైనా తగినదానవే! ఆ తరవాత?"

తరవాత శ్రీ విరాజితం తిరిగీ ఒక పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టింది:

"రంగనాయకీ! ఆ రాత్రి నా జన్మలో నేనెన్నటికీ మరిచిపోలేదు. అప్పుడే ఆయన నాకీ ముద్దుటుంగరం వేలికి పెట్టారు. అది

సంక్రాంతి

కొమరగిరి వేంకటసుబ్బారావు

తెల్లవారెను, తేగు పండ్లెల్ల రాలె,
చెల్లి! నిద్దుర లే లెమ్మ, పిల్లలంద
రేరుకొనకుండ ముందుగా నేగి మనము
తెచ్చుకొని మంచి ముగ్గుతో మచ్చకైన
రథము, చిలుకచాప, విసనకఱ్ఱయును, మల్లె
పందిరియు, మంచి గుమ్మడి పండు, పెండ్లి
పీట మొదలైన వెన్నియో పెద్ద చిన్న
బొమ్మ లెన్నింటినో మన గుమ్మమందు
వేసి, గొబ్బెమ్మలన్ జేసి వేగ పెట్ట
వలయు, సంక్రాంతి పురుషుడు వచ్చువేళ
యగును, లెమ్మ చెల్లి! తలలంటుకొని
జడలు వేసుక బొమ్మల చక్కగాను
పేర్చి పేరంటమును బిల్వ వెళ్ళవలయు.

"అమ్మ బొట్టెట్టుకొనుడు, సాయంత్రమునకు
పండ్లుపోతుము మా చెల్లి పద్మినికిని,
గాన తప్పక మీ రట కరుగుదెంచి
యందరికి పోలె దీవించుడమ్మ! సెలవు"

★ మెలకువ ★

సరిగా గోదాదేవి కల్యాణం రోజుల్లోనే జరిగింది. అది జరిగి అప్పుడే నాలుగేళ్ళయింది. సరీగా ఇంచుమించుగా ఇదే సమయంలో ఆ పారిజాతం చెట్టు కానుకొని నేను నెవ్వప్ప నాయనింగారి రాకకోసం ఎదురుచూస్తూ నిలుచున్నాను. అంతలో ఆ ఎదురుగా ఉన్న గుమ్మం తలుపు తట్టిన చప్పుడైంది. అది వినగానే నా గుండె గుబగుబ లాడింది——"

శ్రీ విరాజితం అంతవరకు చెప్పి హఠాత్తుగా ఆగింది. అంతలో ఆ భవంతి వీథి గుమ్మం దగ్గిర భోరుమని మంగళతూర్యాల సందడి మిన్నుముట్టింది. రంగనాయకి ఆ సందడి వింటూనే అదిరిపడి లేచింది:

"అదిగో! స్వామి కళ్యాణోత్సవం ఊరేగింపు మన గుమ్మంముందే నిలబడ్డట్టుందే! ఇద్దరం వెళ్ళి త్వరగా స్వామికి మంగళహారతి ఇచ్చివద్దాంరా!"

అని రంగనాయకి ఆ కథ పూర్తి కాకుండానే తొందరగా తనతో కలిసి రావలిసిందని శ్రీవిరాజితాన్ని బలవంత పెట్టింది. కాని శ్రీవిరాజితం రంగనాయకి మాట వినిపించుకోలేదు:

"మంచి ఉపాకాలంలో కథ వినకుండా పరిగెత్తుకు పోతానంటావు! నువ్వెప్పుడూ ఇంతే! నే నిప్పుడు నీతో రాలేను సుమా! కావలిస్తే నీవు వెళ్ళిరా!"

అని రుసరుస లాడింది. రంగనాయకి మరిచేసేదేమీ లేక తొందరతొందరగా భవంతి సింహద్వారం దగ్గిరికి వెళ్ళిపోయింది. శ్రీవిరాజితం మరి చేసేదేమీ లేక గది తలుపు తెరిచి ఒయ్యారంగా అడుగులు వేసుకుంటూ పారిజాతం దగ్గిరికి వెళ్ళింది. నేలమీద రాలుతున్న పువ్వులొక్కొక్కటే ఏరి సిగలో తురుముకుంది.

ఆ విధంగా ఆ పువ్వులు సిగలో తురుముకుంటూంటే ఆమెకుపూర్వం ఆ ప్రదేశంలో తా ననుభవించిన ఆనందం అంతా ఒక్కమారుగా జ్ఞాపకం వచ్చింది. ఆ పూర్వానుభూతి సంస్మరణలో మునిగిపోయిన శ్రీ విరాజితం అయిదారు నిమిషాలవరకు పాలరాతి ప్రతిమలా అలాగే నిలబడింది. ఆమె ఆ ఆనందానుభూతి అంతా చెలికత్తెతో చెప్పుకోవాలని ఎంతైనా అనుకుంది. కాని అంతలోనే రంగనాయకి స్వామికి హారతి ఇవ్వాలని వీధి గుమ్మంలోనికి వెళ్ళిపోయింది.

'రంగనాయకి ఎప్పుడూ ఇంతే'అని రుసరుసలాడుతూ శ్రీవిరాజితం ఇంకా కొంతసేపటివరకు అక్కడే నిలబడింది.

3

తరవాత శ్రీ విరాజితం తొందరగా అడుగులు వేసుకుంటూ పడకగదిలో ప్రవేశించింది. ఆమెకెదురుగా కొలువా ముసుగు కనిపించింది. అదిచూచి శ్రీవిరాజితం కొంచెం ఆశ్చర్యపడింది

"రంగనాయకి అప్పుడే లోపలికి వచ్చి వేసిందే! అడుగుల చప్పుడైనా వినబడ లేదే! పరధ్యానంగా ఏదోఆలోచిస్తూంటే నాకేమీ వినబడలేదు కాబోలు!"

అని తన ఆలస్యానికి కొంచెం కించపడింది. వంటనే మిగిలినకథ రంగనాయకితో చెప్పడం మొదలుపెట్టింది :

"రంగా! నీవప్పుడే తిరిగి వచ్చివేసిన సంగతి నేను గమనించనే లేదుసుమా! ఆ తరవాత ఏంజరిగిందో తెలుసునా! ఆయన గుమ్మంతలుపు తెరుచుకుని తటాలున లోపలికి వచ్చారు. నే నాయన్ని చూస్తూనే శిలాప్రతిమలా నిలబడిపోయాను. ఆ సమయంలో నాకు కాళ్ళాడలేదు. ఆయన లోపలికి వస్తూనే నన్ను బిగువుగా గుచ్చి కౌగలించుకున్నారు. అలాగ ఆ కౌగిలింతలో ఎంతసేపున్నానో నాకే తెలియదు! అదంతా నాకొక్క క్షణంలో కన్ను మూసి తెరిచినంతలో జరిగిపోయినట్లనిపించింది. ఆక్షణం నేనెన్నటికీ మరిచిపోలేను రంగనాయకీ!"

అని శ్రీవిరాజితం ఒక పేద నిట్టూర్పు

వైటోడెంట్
దంతక్రిములను
సంహారించే పండ్లపొడి
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్. మద్రాసు-3౦.

విడిచిపెట్టింది. తరవాత రంగనాయకి కేసిచూసింది. రంగనాయకికి అడుగడుక్కీ ప్రశ్నలు వెయ్యడం అలవాటు. కాని ఆమె శ్రీవిరాజితం చెప్పింది విని ఊ కొట్టనైనా ఊకొట్టలేదు.

"అదేమిటి రంగనాయకీ! నన్నింతో బలవంతపెట్టి చెప్పేది కడకంటా వినకుండా అప్పుడే కునికిపాట్లు పడుతున్నావా?"

అని శ్రీవిరాజితం రంగనాయకి ముఖంవైపు కొంచెం పరిశీలనగా చూసింది.

ఆ పరిశీలనతో శ్రీవిరాజితాని కొక్కసారిగా గుండె జలదరించింది. ఒళ్లంతా ముచ్చెమటలు పోశాయి!

అక్కడ ముసుగు తన్ని పడుకున్నది రంగనాయకి కానేకాదు! ముద్దుకృష్ణప్ప నాయకుడు! అతడెప్పుడు లోపలికి వచ్చాడో ఆమెకు తెలియనేలేదు. బహుశః స్వామి ఊరేగింపు ఇంటిముందర నిలిచినప్పుడాయన నెమ్మదిగా లోపలికి వచ్చాడేమో! అది గమనించి రంగనాయకి మళ్లీ లోపలికి రావడమే మానివేసిందేమో!

అలాగ శ్రీవిరాజితం మనస్సులో ఎన్నెన్నో ఊహాపరంపర లొక్కక్షణంలో గ్రక్కున మెరుపుల్లా మెరిసిపోయాయి.

శ్రీవిరాజితం ముద్దుకృష్ణప్ప నాయకుని ముఖం మళ్ళీ బాగా పరిశీలనగా చూచింది. అతడు మేలుకున్నా నిద్రపోతున్నట్టే నటిస్తున్నాడు. తిరిగి పడకగదిలోకి వచ్చినప్పటినించీ తాను చెప్పినదంతా అత డాలకించాడేమోనని ఆమెకు కొంచెం భయంవేసింది. అక్కడ పడుకున్నది రంగనాయకే అని భ్రమించి ఆమె ఆవిధంగా తన పూర్వగాథ ఏకరువు పెట్టింది.

ఆమెకా క్షణంలో మెరుపులా ఒక

తెల్లవెంట్రుక లుండవు

(GOVT REGD).

తెల్లవెంట్రుకలను చూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా మనోహర "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిన తయారైనది. 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలు నల్లగా వుండును. ఇదిగాక మెదడుకు చల్లదనము ఇచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0; 3 సీసాలు రు. 12-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి హామీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.)

భోగి మంట

చిత్రకారుడు: పి. నాగేశ్వరరావు, — కోనూరు

ఉపాయం తట్టింది. ఏమీ ఎరగనట్టుగా తన కథ మళ్ళీ మొదలు పెట్టింది:

"రంగనాయకీ! అప్పుడే కునికిపాట్లు పడుతున్నావా! నేను చెప్పేదంతా అయిపోయిందిలే! ఈ కాస్త కొంచెం శ్రద్ధగా విను మరి!

"నేనలాగ ఎంతసేపున్నానో నాకే తెలియదు. ఆ తరవాత మా అమ్మవచ్చి నేనింకా లేవలేదేమని నా పడకగది తలుపు గట్టిగా తట్టింది. దానితో ఆ పాడు పీడకల అంతా ఒక్కసారిగా మంచు కరిగినట్టుగా కరిగిపోయింది. రంగా! లేచాక ఆ పాడుకల తలుచుకుని నన్ను నేనే చీదరించుకున్నాను. ముద్దుకృష్ణప్పనాయనింగారి ఒద్దికలో హాయిమంటూ కాలక్షేపం చేస్తున్న నాకీ పాడిలాంటిపాడుకలవచ్చిందే అని ఎంతైనా నొచ్చుకున్నాను. ఆయన నట్టింట లేకపోవడం వల్లనే నా కిలాంటి అనరాని వినరాని పాడుకల వచ్చిందనుకొని ఆ మర్నాడు ప్రొద్దునే లేచి సచేలస్నానం చేశాను. నాకు వచ్చిన పాడుకలంతా ఇది."

అని శ్రీవిరాజితం ఎంతో మెలకువగా ఆ ఇరుకులోనించి తప్పించుకొని తేలిగ్గా ఇవతల పడింది.

తరవాత నెమ్మదిగా ముద్దుకృష్ణప్ప నాయకుని ముఖంమీది ముసుగు తొలిగించి ఎంతో ఆప్యాయంగా ఒక్క ముద్దు పెట్టుకుంది:

"ఇదిగో! మీ రెప్పుడు లోపలికి వచ్చారు! పిల్లిగా అడుగులు వేసుకుంటూ మెల్లిగా లోపలికి వచ్చిపడుకున్నారా? అమ్మదొంగా! మీ రంతటివారు తగినవారే! ఇందాకటినించీ మిమ్మల్ని చూసి రంగనాయకే అనుకున్నానుసుమండీ!"

అని శ్రీవిరాజితం ముద్దుకృష్ణప్పనాయని ముఖంమీద తిరిగి ఆపేక్షగా ముద్దుల వర్షం కురిపించింది.

ఆ ఉపాయంతో కొంచెం అనుమానంగా ఆమె చెప్పే కథ వింటున్న ముద్దుకృష్ణప్ప నాయని మనస్సులోని అనుమానాలన్నీ ఒక్కసారిగా పటాపంచలై పోయాయి.

అంతవరకు అతడు మేలుకునే ఉన్నాడు కాని నిద్రపోతున్నట్టే నటించాడు. అయితే ఇప్పుడు నిజంగానే మేలుకొన్నట్టుగా నటించి లేచి కూర్చున్నాడు. శ్రీవిరాజితం తన పాచిక పారినందుకు సంతోషంతో అతన్ని మరింత బిగువుగా కౌగలించుకుంది.

ఆ గాఢాశ్లేషంతో అతని నేత్రాలు మళ్ళీ నిద్రాభారంతో మూసిపోయాయి. ★